

బేగంపేటలో తెలంగాణ రన్నర్స్ లోగో ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వ్యాయామంతోనే ఆరోగ్యం : స్పీకర్ ప్రసాద్ కుమార్

బేగంపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): వ్యాయామం ద్వారానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని.. ఇందుకు నడక లేదా పరుగు ఆవశ్యకత ఎంతో ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివావారం బేగంపేటలోని ప్లాజా హోటల్‌లో సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్ ఆధ్వర్యంలో తెలంగాణ రన్నర్స్ లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ లోగో, వెబ్ సైట్ , టీ. షర్ట్‌లను సంస్థ ప్రతినిధులతో కలిసి స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల జూన్7న ప్లాజా హోటల్‌లో ఎక్స్ జూన్ 8వ తేదీన నెక్లెస్ రోడ్డులో 3కె, 5కె, 10కె, 21కె రన్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి కన్‌స్ట్రక్షన్స్ ఎండి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అదనపు కమిషనర్ ఎస్.వై ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత వైద్యుడి కళ్లుగప్పి చెక్కులు చోరీ.. రూ.32 లక్షలు డ్రా

ఇన్సూరెన్స్ ఏజెంట్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత వైద్యుడి కళ్లుగప్పి చెక్కులు చోరీ రూ.32 లక్షల నగదు డ్రా చేసిన ఇన్సూరెన్స్ ఏజెంట్‌పై కేసు నమోదయింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 3లో నివసించే శైలకరణ్ విశ్రాంత వైద్యుడు. రెండు నెలల క్రితం రిలయన్స్ నిప్పాన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్ నంటూ బోడుప్పల్‌కు చెందిన వీరన్న అనే వ్యక్తి వచ్చా డు. అతని ఐడెంటిటీ కార్డు, బిజినెస్ కార్డు చూశాక శైలకిరణ్ అతన్ని లోపలికి రానిచ్చాడు. అయితే ఆ సమయంలో వైద్యుడి కళ్లు కప్పి వీరన్న చెక్ బుక్‌లో నుంచి 11 చెక్కులను చోరీ చేశాడు. వారం రోజుల తర్వాత శైలకరణ్ ఖాతాలో నుంచి రూ.32 లక్షలు డ్రా అయ్యాయి. అప్పుడు ఆరా తీయగా అది వీరన్న పనే అని తేలింది. అతన్ని గట్టిగా అడగగా తాను తప్పు చేసినట్టు అంగీకరించడంతో పాటు కొంత సమయం ఇస్తే డబ్బు తిరిగి కడతానని చెప్పాడు. ఈ మేరకు రూ.11 లక్షలు తిరిగి ఇచ్చాడు. మిగతా డబ్బు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండటంతో ఈ నెల 24న బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తప్పుడు ఫోన్ పే మెసేజ్‌తో నగల వ్యాపారిని బురిడీ కొట్టించిన మహిళ

అమీర్‌పేట, మే 25 (ఆంధ్రజ్యోతి): బంగారం కొనేందుకు పిల్లాడితో నగల షాపుకు వచ్చిన ఓ మహిళ కొనుగోలు అనంతరం ఫోన్‌పే చేసినట్టుగా తప్పుడు మెసేజ్ చూపించి ఉడాయించిన సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేటలో సురేందర్ సింగ్ అనే వ్యాపారి మయూరి జ్యూవెలరీ షాపు నిర్వహిస్తున్నాడు. శనివారం ఓ మహిళ పిల్లాడితో కలిసి నగలు కొనేందుకు వచ్చింది. ఈ సందర్భంగా 2.95 గ్రాముల బరువు గల బ్రాస్‌లెట్ ను కొనుగోలుచేసింది. దీని ఖరీదు రూ.33,300 ఈ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి అనంతరం వచ్చిన మెసేజ్‌ను సదరు షాపు యజమానికి చూపించి వెళ్లిపోయింది. కొద్ది సేపటి తరువాత యజమాని తన ఫోన్‌లో బ్యాలెన్స్ చెక్ చేయడంతో కనిపించలేదు. దీంతో మోసపోయానని గ్రహించి ఎస్‌ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇది ముమ్మాటికి సైబర్ నేరగాళ్ల పన్నాగంగా పోలీసులు భావిస్తున్నారు.

గంజాయి వినియోగిస్తున్న నలుగురి అరెస్ట్

బంజారాహిల్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): గంజాయి వినియోగిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 10 జహీరానగర్‌లో కొంత మంది గంజాయి తాగుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే వారు దాడులు నిర్వహించగా మహ్మద్ సాద్, అబ్దుల్లా ఒమర్, షేక్ షారుఖ్, మహేందర్ రాజేందర్ సింగ్ అలియాస్ రాజు గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డారు. వారినుంచి సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దుర్భాషలాడిన మైనర్

బంజారాహిల్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దుర్భాషలాడిన మైనర్ పై కేసు నమోదయింది. నగరానికి చెందిన శ్రీకాంత్ బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24న బంజారాహిల్స్ ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్ వద్ద విధుల్లో ఉండగా ఓ మైనర్ ద్విచక్ర వాహనంపై అటుగా వచ్చాడు. శ్రీకాంత్ అతన్ని ఆపి లైసెన్స్ అడగగా ఎందుకు చూపించాలంటూ మైనర్ ఎదురు ప్రశ్నిస్తూ దుర్భాషలాడాడు. శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీ కొట్టిన కారు



ప్రమాదానికి గురైన కారు

బంజారాహిల్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో కారు అదుపు తప్పి బీభత్సం సృష్టించింది. ఆదివారం ఫిలింనగర్ నుంచి వేగంగా వచ్చిన కారు జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 45 వద్ద అదుపు తప్పింది. అక్కడే ఉన్న డివైడర్‌ను వేగంగా ఢీ కొట్టింది. బెలూన్ తెరుచుకోవడంతో డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తి ప్రాణాలతో బయట పడ్డాడు. అక్కడే కారు వదిలేసి పారిపోయాడు. కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యరూపకం

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

మాదాపూర్, మే 25: (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రేణుకా ప్రభాకర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. గణపతి కౌతం, పుష్పాంజలి, రామదాసు కీర్తన, స్వరజతి, ధనశ్రీ తిల్లాన, కళింగ నర్తన తిల్లాన, ఆడెనమ్మా, అన్నమాచార్య కీర్తనలు, నృసింహ స్వామి కీర్తన, హనుమాన్ చాలీసా, మంగళం అంశాలను శ్రావణి, ప్రణతి, గితికా, రీతిక, దేవిక, లాస్య, ఐషాని, చక్రిత, వైష్ణవి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.



సమస్యలకు కేరాఫ్ వెంగళరావునగర్!

- కాలనీలో మౌలిక వసతులు కరువు
- వీధి దీపాలు వెలగవు
- నిలిచిపోయిన ఫంక్షన్ హాల్ పనులు
- తరచూ పొంగుతున్న మ్యాన్ హోల్స్

వెంగళరావునగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోనే అతి పెద్ద కాలనీ వెంగళరావునగర్. ఇది ఏర్పడి సుమారు 40 ఏళ్లు గడుస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. అప్పుడు హౌసింగ్ బోర్డ్.. ఏ,బీ,సీ,డీ బ్లాక్‌ల పేరుతో గృహాలను నిర్మించింది. ప్రస్తుతం పాత గృహాల స్థానంలో బహుళ అంతస్థుల భవనాలు వెలిశాయి. చిన్నపాటి శుభకార్యం చేసుకుందామనుకున్నా ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాలు లేదు. కాలనీ ఏర్పడినప్పుడు వేసిన డ్రైనేజీ పైపులైన్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. వీధి దీపాలు ఉన్న చాలా ప్రాంతాల్లో అవి వెలగడమే లేదు. తాగు నీటి కోసం స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఎండా కాలంలోనే కాదు వర్షాకాలం, శీతాకాలాల్లో కూడా నీటి కోసం ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కాలనీలో ఎప్పుడో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ప్రమాదం సంభవించక ముందే ట్యాంకును కూల్చివేసి, ఆ స్థలాన్ని కాలనీకి కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీ ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో ఫుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించి చిరు వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి.

కమ్యూనిటీ హాల్ కొరత.. నిలిచిన పనులు

కాలనీ నాలుగు బ్లాకుల్లో సుమారు 12 వేలకు పైగా జనాభా ఉంది. స్థానికులు చిన్నపాటి శుభకార్యం చేసుకుందామనుకున్నా కమ్యూనిటీ హాల్ కానీ, ఫంక్షన్ హాల్ కానీ లేదు. దీంతో అధిక డబ్బు వెచ్చించి వేరే ప్రాంతాల్లోని ఫంక్షన్ హాల్‌లో శుభకార్యాలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాళీస్థలంలో సుమారు రూ.5కోట్లతో బహుళ ప్రయోజన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు చేపట్టినా నిధులు లేకపోవడంతో స్లాబ్, పిల్లరు మాత్రమే వేశారు. కొంత కాలంగా నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయి. శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్ ప్రాంతం ఖాళీగా ఉండడంతో ప్రజలు చెత్త, వ్యర్థాలు వేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

ఆక్రమణలు, రహదారులపైనే వాహనాల పార్కింగ్

రహదారులు, ఫుట్‌పాత్ లు ఆక్రమించి చిరు వ్యాపారాలు నిర్వహించడమే కాకుండా రహదారులపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో రహదారులు కుంచించుకుపోయి వాహనాల రాకపోకలు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరయితే తమ ఇళ్ల ముందు ఉన్న ఫుట్‌పాత్ స్థలాన్ని రోజు, నెల వారిగా అద్దెలకు కూడా ఇచ్చుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి అయ్యిందంటే చాలు.. మందు బాబులు, గంజాయి బ్యాచ్, హల్చల్ చేస్తోంది.



కాలనీలో దెబ్బతిన్న మ్యాన్ హోల్



ఏ-బ్లాక్ లో వెలగని వీధి దీపాలు



అయ్యప్ప మైదానం వద్ద గుంతల రహదారి

కాలనీ సమస్యలను పరిష్కరించాలి



కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులు, కార్పొరేటర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. పాత డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల స్థానంలో అధిక సామర్థ్యం ఉన్న పైపులైన్ లు వేయాలి. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. పాడైపోయిన రహదారుల స్థానంలో కొత్తవి వేయాలి. బహుళ ప్రయోజన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి. కమ్యూనిటీ పోలీసింగ్ భాగంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. **- చిలకల వెంకటేశ్వరరావు, వెంగళరావునగర్ సంక్షేమ సమితి అధ్యక్షుడు**

బీసీల హక్కులు, అవకాశాలు హరిస్తే సహించం

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడిన పలువురు వక్తలు



కోటి బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిరికొండ మధుసూదనా చారి, చిరంజీవులు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, దాసు సురేష్

పంజాగుట్ట, మే 25 (ఆంధ్రజ్యోతి): బీసీలు సంఘటితమైతే సాధించలేనిదంటూ ఏమీ లేదని, పార్టీలు, సంఘాలు వేరైనా రాజ్యాధికారం కోసం బీసీలంతా ఒక్కతాటిపైనే ఉంటారని వక్తలు అన్నారు. బీసీల హక్కులు, అవకాశాలు హరిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనా చారి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్, తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు ఎక్కువ మొత్తంలో ప్రజాప్రతినిధులు కావడానికి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందన్నారు. సభ్యత్వాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి బీసీ నాయకులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలన్నారు. బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ చివరి వరకు పూర్తి చేస్తామని దాసు సురేష్ అన్నారు. గ్రామ, వార్డు, మండల, బస్తీ, పట్టణ, నియోజకవర్గ, జిల్లాల వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతుందని అనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీలు, మండలాలు, నియోజకవర్గాల వారీగా కమిటీల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 15 ఏళ్లు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉంటుందని, ఆన్ లైన్‌లో కూడా ఉచితంగా సభ్యత్వ నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. క్రియాశీలక నాయకులకు బీమా సదుపాయాన్ని కల్పించనున్నామని, యువత, మహిళలకు అన్ని కమిటీలలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. సమావేశంలో జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, వివిధ సంఘాల నాయకులు తాడూరి శ్రీనివాస్, ఎర్ర సత్యనారాయణ, నందగోపాల్, వంశీ కృష్ణ, అరుణశ్రీ ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్యం రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



నరికిన చెట్ల కొమ్మలు, చెత్తను తొలగిస్తున్న సిబ్బందితో కాంగ్రెస్ నేత విశాల్ సుధాం తదితరులు

స్వచ్ఛ సంరక్షణకు ప్రాధాన్యం: కాంగ్రెస్ నేత విశాల్

బేగంపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సంరక్షణకు, పరిశుభ్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత విశాల్ సుధాం అన్నారు. బేగంపేట డివిజన్‌లోని మోతీలాల్ నెహ్రూనగర్‌లో పేరుకుపోయిన నరికిన చెట్ల కొమ్మలను, పొడి చెత్తను తొలగిం చే కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన కోట నీలిమకు స్థానికులు ఇక్కడ నెలకొన్న సమస్యలను వివరించారు. అందు లో భాగంగా విశాల్ సుధాం పర్యవేక్షణలో అధికారులు కొమ్మల తొలగింపుతో పాటు రోడ్లపై ఉన్న పొడి చెత్తను లారీల ద్వారా తరలించారు. అనంతరం కాలనీల్లో ఉన్న ఇంకుడు గుంతల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, అధికారుల సహకారంతో కాలనీలో స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

పబ్లిక్ రోడ్డును ఆక్రమించి దౌర్జన్యం

- రహదారిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న భూమి యజమాని రతన్ రెడ్డి



వివరాలను వెల్లడిస్తున్న ప్రొఫెసర్ రతన్ రెడ్డి, బి.సందీప్, బి.సంధ్య

పంజాగుట్ట, మే 25 (ఆంధ్రజ్యోతి): మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లా దేవరయాంజల్, కండ్లకోయ, మునీరాబాద్ గ్రామ శివార్లలోని భూములకు వెళ్లే పబ్లిక్ రోడ్డును ఆక్రమించి రహదారిని తవ్వుతూ రాకపోకలకు ఇబ్బందులు కలుగజేయడమే కాకుండా స్థానికులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఓయూ విశ్రాంత ఆచార్యుడు, భూమి యజమాని బి.రతన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బి.సందీప్ రెడ్డి, బి.సంధ్యలతో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. భూకబ్జాదారులు 200 గజాల రహదారి, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని,తమ ఫిర్యాదు మేరకు ఈ సంవత్సరం ఏప్రిల్ 30న హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి రహదారిని పునరుద్ధరించారని తెలిపారు. వారు వెళ్లిపోయిన తర్వాత కబ్జాదారులు మళ్లీ రోడ్డును ధ్వంసం చేశారన్నారు. భారీ గుంతలు తవ్వి రాకపోకలకు అంతరాయం కలిగించారని ఆరోపించారు. గడిచిన కొన్ని రోజులుగా రహదారి మూతపడడంతో మూడు గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి భూ కబ్జాదారుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారిని బాగుచేసి రాకపోకలను పునరుద్ధరించాలని కోరారు. ఈ రహదారి జాతీయ రహదారి 44కు అనుసంధానంగా ఉన్న రహదారి అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో న్యాయస్థానం, తహసీల్దార్ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు.



గర్భగుడిలో రేణుకాఎల్లమ్మను దర్శించుకుంటున్న తలసాని యువంత్, రిషిక యాదవ్ దంపతులు

బల్కంపేట ఎల్లమ్మకు పూజలు

అమీర్‌పేట, మే 25 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట రేణాకా ఎల్లమ్మను ఆదివారం మాజీ మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలసాని శ్రీనివాస్ యాదవ్ సతీమణి సువర్ణ యాదవ్‌తో కలిసి నూతన దంపతులు తలసాని యువంత్, రిషిక యాదవ్‌లు దర్శించుకున్నారు. యువ దంపతులను గర్భగుడిలోకి సూపరిండెంట్ హైమావతి సాదరంగా ఆహ్వానించి వేదపండితుల ఆశ్వీరచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ నాయకులు హన్మంతరావు, అశోక్ యాదవ్, వనం శ్రీనివాస్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, రాహుల్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమంలో లేరు ● మాజీమంత్రి జానారెడ్డి చొరవ తీసుకోవాలి ● ఉద్యమకారుల డిమాండ్



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

పంజాగుట్ట, మే 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పలువురు ఉద్యమకారులు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని, ఉద్యమంలో పాల్గొన్న మాజీ మంత్రి కె.జానారెడ్డి చొరవ తీసుకొని జూన్ 2 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా సీఎంను ఒప్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్)ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఫోరం కన్వీనర్ జి.ఐలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు పలు తీర్మానాలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ హామీలలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం నెలకు రూ.25 వేల పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పది వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ వేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో 20 శాతం కేటాయించాలి.

తెలంగాణ సాంస్కృతిక విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పించి ఉద్యమ కళాకారులకు ఇవ్వాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలి. తెలంగాణ సినిమా పాలసీని ప్రకటించాలి. మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలును ప్రారంభించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మే 25 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళుతున్న వృద్ధుడ్ని రైలు ఢీకొనగా అక్కడికక్కడే మరణించిన ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్ - చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని 65 ఏళ్ల వృద్ధుడు రైలు పట్టాల పక్క నుంచి నడుచుకుంటూ వెళుతుండగా గుంటూరు నుంచి సికింద్రాబాద్ వైపునకు వస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీలో భద్రపరిచారు. మృతుడి ఆచూకా తెలిస్తే 8712658581 నంబరుకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీ మంత్రిని కలిసిన టీటీడీపీ నేతలు

నల్లకుంట, మే 25 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ఏపీ కడపలో ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరిగే మహానాడు నేపథ్యంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నల్లెల కిషోర్, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ ఏపీ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మహానాడులో తెలంగాణ నుంచి వచ్చే నాయకుల వసతుల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రదీప్ గౌడ్, శ్యామ్‌కుమార్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసిన తెలంగాణ టీడీపీ నేతలు నల్లెల కిషోర్, కె.కిరణ్‌కుమార్



భరతనాట్యం ప్రదర్శించిన నాట్యకళాకారులతో అతిథులు

అద్భుతంగా భరతనాట్య అరంగేట్రం

చిక్కడపల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): సురభి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ భరతనాట్య గురువు వినీత శ్రీనందన్ శిష్యులు ధృతి సుహానీ, ఆరాధ, అద్వైత, కృషి భరతనాట్య అరంగేట్రం చేశారు. ఈ ప్రదర్శన ఆదివారం త్యాగరాయ గానసభలో అద్భుతంగా జరిగింది. గురువు వినీత, కృష్ణన్‌తో కలిసి నట్టువాంగం చేయగా సురేష్‌బాబు గాత్రసహకారం అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీరామరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత గ్రామం పాల్వంచకు చెందిన నలుగురు బాలికలు భరతనాట్యంలో శిక్షణ పొంది తొలి ప్రదర్శనలోనే తమ ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు.

నిఘా నేత్రాల జాడేది?

- సికింద్రాబాద్ పరిధిలో పెరుగుతున్న నేరాలు
- బస్టాపులో దొంగల స్వైర విహారం
- నేరస్థులను పట్టుకోవడంలో పోలీసుల విఫలం
- సీసీ కెమెరాలు ఏర్పాటుకు దుకాణదారుల వినతి

అడ్డగుట్ట, మే 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని ప్రదేశాల్లో పెరుగుతున్న నేరాలు, చిన్న చిన్న వస్తువులు పోతే ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్న బాధితులు. సికింద్రాబాద్ ప్రధాన కూడళ్ల వద్ద లేని సీసీ కెమెరాలు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని దుకాణదారులు కోరుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ప్రతిరోజూ వందలకొద్దీ ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేక నేరాలు జరుగుతుండటం షరా మామూలైంది.

ఇదిలా ఉంటే గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెజిమెంటల్‌బజార్‌లో అక్కడక్కడ సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ మరికొన్ని ప్రదేశాల్లో లేకపోవడంతో గంజాయి బాబులు హల్‌చల్ చేస్తున్నారు. కొద్దీరోజుల క్రితం ఓ వ్యక్తిపై గంజాయి గ్యాంగ్ దాడికి పాల్పడితే అక్కడ సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. రెజిమెంటల్‌బజారులో దాదాపు నలభై లాడ్జీలు, డార్మెటరీలు ఉన్నప్పటికి దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇక్కడి లాడ్జీల్లో ఉండటానికి ముందుకు రావడంలేదు. అలాగే రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ అంతగా లేకపోవడం పర్యాటకులకు ఇబ్బందిగా మారింది.



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా కానరాని సీసీ కెమెరాలు



దుకాణాల సముదాయాల ముందు లేని సీసీ కెమెరాలు

జాడ దొరకని మిస్సింగ్ కేసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కొంతమంది మతిస్థిమితం లేని వ్యక్తులు అనుమానాస్పదస్థితిలో అదృశ్యమవుతున్నారు. ఇటీవల గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. రైల్వేస్టేషన్ లోపల సీసీ కెమెరాలు ఉన్నా, స్టేషన్ బయట లేకపోవడంతో అదృశ్యమవుతున్న వ్యక్తుల ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్ గణేష్ దేవాలయం, ఓలిఫెంటా రైల్వే బ్రిడ్జి, ఆల్ఫా హోటల్, రైల్వే స్టేషన్ పార్సల్ కార్యాలయం సమీపంలో సీసీ కెమెరాల జాడలేదు.

ఇక్కడ దొంగల భయం

వాణిజ్యకేంద్రంగా పేరున్న సికింద్రాబాద్‌కు పలు ప్రాంతాల నుంచి వ్యాపార నిమిత్తం వచ్చేవారు, ఇక్కడి నుంచి వెళ్లేవారు కోకొల్లలు. దీనికి తోడు ఇక్కడ దొంగల భయం ఎక్కువని వినికిడి. అప్రమత్తంగా లేకపోతే అంతే నగలు, బ్యాగులు మాయం చేస్తుంటారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు తగ్గుతాయని పోలీసులు భావించినా, ఇటీవల నార్త్‌జోన్ పరిధిలో వందకు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా నేరాలు జరుగుతూనే ఉన్నాయి. దొంగల చిత్రాలు సీసీ కెమెరాల్లో కనిపించకుండా చోరీలు చేసేందుకు జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ కెమెరాలు లేని ప్రాంతాలు

- సికింద్రాబాద్ ఓలిఫెంట రైల్వే బ్రిడ్జి వద్ద
- రేతిఫైల్ బస్టాండులోపలి భాగం, ప్రధాన మార్గంలో.
- సంగీత్ నుంచి రామకృష్ణ హోటల్ వైపున
- సికింద్రాబాద్ గార్డెన్ రెస్టారెంట్ దృశ్యాలు సగం మాత్రమే కనిపిస్తుంది. మిగతా ప్రాంతాల దృశ్యాలు కనిపించడం లేదు.
- బోయగూడ, యశోద ఆస్పత్రి, గార్డెన్ నుంచి వైఎంసీఏ వెళ్లేదారిలో ఫుటేజీలు కనిపించవు.
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలోని కారు పార్కింగ్ - పార్సిల్ కార్యాలయం వైపున

జేబు కత్తిరిస్తున్న దొంగలు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఒకవేళ రైళ్లు లేకపోతే తెల్లవారు ఝామున వెళదామని రాత్రి సమయంలో అక్కడే నిద్రిస్తుంటారు. ఇలా పడుకుంటున్న ప్రయాణికుల జేబులు కత్తిరించేందుకు దొంగలు చేతివాటం చూపిస్తున్నారు. ఫిర్యాదు చేయడానికి గోపాలపురం పోలీస్ స్టేషన్ దూరంగా ఉండడంతో ఎవరు కూడా ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడంలేదు.



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్‌ఓసీ అందజేత

రెజిమెంటల్‌బజార్, మే 25(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ డివిజన్ కోనేరు స్ట్రీట్‌కి చెందిన జుట్టు నవీన్ అనారోగ్యం కారణంతో నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందటానికి ఎమ్మెల్యే శ్రీగణేశ్ సహకారంతో రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసీని స్థానిక కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, వెంకట్ రాజు, మల్లేశ్, దేవేందర్, బాల్‌రాజ్, నాగేంద్ర జుట్టు నవీన్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల ఏర్పాటు అభినందనీయం

తిరుమలగిరి మే 25 (ఆంధ్రజ్యోతి): యువతీ, యువకులకు శరీరాకృతిని పెంపొందించుకోవడానికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరసింహన్ కన్నన్ అన్నారు. హైదరాబాద్ జిల్లా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను మజిల్ కనెక్ట్ జిమ్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.అరవింద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత దేహధారుడ్యాన్ని, ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మజిల్ కనెక్ట్ జిమ్ ఇలాంటి పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విజేతలకు బహుమతులను, కాష్ అవార్డులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకుడు సామ్సన్ సూర్యకాంత్, కంటోన్మెంటు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, సీనియర్ నాయకుడు జీవి బాల్‌రాజ్, నరేందర్‌లు ఉన్నారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేవైఎం, బీజేపీ నాయకులు

బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

బౌద్ధనగర్, మే 25(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం సీతాఫల్‌మండి, వారాసిగూడల్లో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటంతో త్రివిధ దళాలకు, ప్రధానమంత్రికి వందనాలు తెలుపుతూ నాయకులు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. నగర యువమోర్చా నాయకులు గంగాధర్, సందీప్, శివాజీ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు భరత్, అరవింద్, లడ్డు, ఉపేందర్, యశ్వంత్‌తో పాటు బీజేపీ నాయకులు కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, మద్దెర్ల శ్యాంసుందర్, అంబాల రాజేశ్వరరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు

వారాసిగూడ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ప్రదేశ్ గంగపుత్రం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ ఎ.ఎల్.మల్లయ్య జయంతిని వారాసిగూడ కార్యాలయంలో నిర్వహించారు. పలువురు గంగపుత్ర సంఘ నాయకులు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎర్రబోయిన మల్లేష్, ఎం.రాజలింగం, పాక గాలేష్, కటుకూరి అశోక్, ముఠా గణేష్, రాచమల్ల కృష్ణమూర్తి, రాజమౌళి, స్వర్ణలత పాల్గొన్నారు.

- (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)

విద్యుత్ శాఖ అధికారుల కొత్త ఫోన్ నంబర్లు

రాంగోపాల్‌పేట్, మే 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సర్కిల్ ప్యారడైజ్ డివిజన్ పరిధిలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లో అత్యవసర పరిస్థితిలో పనిచేసే ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్లు, ఆపరేషన్ విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయని ప్యారడైజ్ డీఈఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించాలని తెలిపారు.

డివిజన్ ఇంజనీర్	8712470324
సహాయ డివిజనల్ ఇంజనీర్ సీబీడీ	8712470341
సహాయ డివిజనల్ ఇంజనీర్ ప్యారడైజ్	8712470343
సహాయ డివిజనల్ ఇంజనీర్ పద్మారావునగర్	8712470342
ఏఈ జనరల్ బజార్	8712470375
ఏఈ బైబిల్ హౌస్	8712470373
ఏఈ ప్యారడైజ్	8712470374
ఏఈ క్లాక్ టవర్	8712470376
ఏఈ తార్నాక	8712470369
ఏఈ సీతాఫల్‌మండి	8712470370
ఏఈ లాలగూడ	8712470371
ఏఈ పార్శిగుట్ట	8712470372
ఏఈ పద్మారావునగర్	8712470368
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ జనరల్ బజార్	8712470542
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ బైబిల్ హౌస్	8712470537
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ ప్యారడైజ్	8712470539
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ క్లాక్‌టవర్	8712470542
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ పద్మారావునగర్	8712470543
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ పార్శిగుట్ట	8712470544
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ సీతాఫల్‌మండి	8712470546
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ తార్నాక	8712470548
ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ లాలాగూడ	8712470550

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడి మృతి



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మే 25 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళుతున్న వృద్ధుడ్ని రైలు ఢీకొనగా అక్కడికక్కడే మరణించిన ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్ - చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని 65 ఏళ్ల వృద్ధుడు రైలు పట్టాల పక్క నుంచి నడుచుకుంటూ వెళుతుండగా గుంటూరు నుంచి సికింద్రాబాద్ వైపునకు వస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీలో భద్రపరిచారు. మృతుడి ఆచూకా తెలిస్తే 8712658581 నంబరుకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బోయినపల్లి మార్కెట్‌కు మహర్దశ?

రూ.కోటి రూపాయల ప్రతిపాదనలకు మంత్రి పచ్చజెండా



బోయినపల్లి మార్కెట్



రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసిన మార్కెట్ చైర్మన్ రాగీరు ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్

సికింద్రాబాద్, మే 25(ఆంధ్రజ్యోతి): దేశంలోనే ప్రసిద్ధి చెందిన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ పట్టనుందా? మార్కెట్‌లో మౌలిక సదుపాయాల మెరుగుతోపాటు అభివృద్ధి పనులు చేపట్టడానికి కమిటీ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో మార్కెట్‌కు మంచి రోజులు వచ్చినట్టు భావిస్తున్నారు. బోయినపల్లిలోని డాక్టర్ అంబేడ్కర్ వ్యవసాయ మార్కెట్ దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ప్రతిరోజూ తెలుగు రాష్ట్రాల తోపాటు, ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలు ఇక్కడికి దిగుమతి అవుతుంటాయి. అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ మార్కెట్‌లో ఇప్పటి వరకూ మంచినీటి సదుపాయం లేదు. రోడ్లు, టాయిలెట్ల పరిస్థితి అంతంత మాత్రమే. వీటన్నింటి దృష్టిలో పెట్టుకుని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబు, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్, ఇతర సభ్యులు, మార్కెట్ కార్యదర్శి వెంకన్న తదితర అధికారులు ఇటీవల ప్రతిపాదనలు రూపొందించారు. కోటి రూపాయిల వ్యయంతో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, కల్పించవలసిన సదుపాయాలతో సమగ్ర నివేదిక తయారు చేశారు. తాజాగా ఆదివారం రాగీరు ఆనంద్‌బాబు, డి.బి.దేవేందర్‌లు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి మార్కెట్ కమిటీ రూపొందించిన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ పనులు చేపట్టడం వలన అటు రైతులు, ఇటు కొనుగోలుదారులకు సదుపాయాలు కలగడంతోపాటు మార్కెట్ రూపురేఖలు మారుతాయని వెల్లడించారు. వీలైనంత త్వరగా పనులు చేపట్టేవిధంగా చూడాలని కోరారు. దీనికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని అనంతరం వారు మీడియా ప్రతినిధులకు తెలిపారు. కాగా ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే దశాబ్దాల కాలంగా నిరీక్షిస్తున్న మంచినీటి వసతి కలుగుతుంది. రోడ్ల నిర్మాణం, ప్రహరీ నిర్మాణం తదితర పనులకు మోక్షం కలుగుతుంది.



నరికిన చెట్ల కొమ్మలు, చెత్తను తొలగిస్తున్న సిబ్బందితో కాంగ్రెస్ నేత విశాల్ సుధాం తదితరులు

స్వచ్ఛ సంరక్షణకు ప్రాధాన్యం: కాంగ్రెస్ నేత విశాల్

బేగంపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సంరక్షణకు, పరిశుభ్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత విశాల్ సుధాం అన్నారు. బేగంపేట డివిజన్‌లోని మోతీలాల్ నెహ్రూనగర్‌లో పేరుకుపోయిన నరికిన చెట్ల కొమ్మలను, పొడి చెత్తను తొలగించే కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన కోట నీలిమకు స్థానికులు ఇక్కడ నెలకొన్న సమస్యలను వివరించారు. అందులో భాగంగా విశాల్ సుధాం పర్యవేక్షణలో అధికారులు కొమ్మల తొలగింపుతో పాటు రోడ్లపై ఉన్న పొడి చెత్తను లారీల ద్వారా తరలించారు. అనంతరం కాలనీల్లో ఉన్న ఇంకుడు గుంతల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, అధికారుల సహకారంతో కాలనీలో స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.



శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారి కృష్ణ తదితరులు

కనులపండువగా శ్రీనివాస కల్యాణం

రాంనగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): వైశాఖ బహుళ త్రయోదశమిని పురస్కరించుకుని రాంనగర్‌లోని జెమినికాలనీ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీనివాస కల్యాణం కనులపండువగా జరిగింది. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తిరుమల తిరుపతి నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన లడ్డూప్రసాదం, తులసీ మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంపును అమలు చేయాలి

రాంనగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులకు 1995 నుంచి పెన్షన్ పెంపును వెంటనే అమలు చేయాలని స్టేట్ బ్యాంక్ అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అనంతకృష్ణ, సీఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు ఉప్పు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ ఎస్‌బీఐ ఉద్యోగులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉప ప్రధానకార్యదర్శి కె.రోహిణిరావు, నాయకులు లక్ష్మారెడ్డి, కృష్ణమురళీ, ములినిరెడ్డి, రవికుమార్, రామకోటేశ్వర్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బేగంపేటలో తెలంగాణ రన్నర్స్ లోగో ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వ్యాయామంతోనే ఆరోగ్యం : స్పీకర్ ప్రసాద్ కుమార్

బేగంపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): వ్యాయామం ద్వారానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని.. ఇందుకు నడక లేదా పరుగు ఆవశ్యకత ఎంతో ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం బేగంపేటలోని ప్లాజా హోటల్‌లో సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్ ఆధ్వర్యంలో తెలంగాణ రన్నర్స్ లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ లోగో, వెబ్‌సైట్ , టీ. షర్ట్‌లను సంస్థ ప్రతినిధులతో కలిసి స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల జూన్7న ప్లాజా హోటల్‌లో ఎక్స్, జూన్ 8వ తేదీన నెక్లెస్ రోడ్డులో 3కె, 5కె, 10కె, 21కె రన్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి కన్‌స్ట్రక్షన్స్ ఎండి యన్నం శ్రీనివాసరెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అదనపు కమిషనర్ ఎస్.వై ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు పూజలు

అమీర్‌పేట, మే 25 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట రేణుకా ఎల్లమ్మను ఆదివారం మాజీ మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలసాని శ్రీనివాస్ యాదవ్ సతీమణి సువర్ణ యాదవ్‌తో కలిసి నూతన దంపతులు తలసాని యువంత్, రిషిక యాదవ్‌లు దర్శించుకున్నారు. యువ దంపతులను గర్భగుడిలోకి సూపరింటెండెంట్ హైమావతి ఆహ్వానించి వేదపండితుల ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ నాయకులు హన్మంతరావు, అశోక్ యాదవ్, వనం శ్రీనివాస్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, రాహుల్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.



గర్భగుడిలో రేణుకాఎల్లమ్మను దర్శించుకుంటున్న తలసాని యువంత్, రిషిక యాదవ్ దంపతులు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య

మత విద్వేషాలను రెచ్చగొట్టడమే బీజేపీ ఎజెండా

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు

ఏఎస్‌రావునగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారం చేపట్టడమే బీజేపీ ఎజెండా అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య ఆరోపించారు. ఆదివారం ఈసీఐఎల్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ దేశంలో కులమతాల ఘర్షణకు బీజేపీ కారణం అన్నారు. భారత్-పాక్ యుద్ధం కంటే దేశంలో మతఘర్షణతోనే ఎక్కువమంది చనిపోయారని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ పేద, బడుగు, బలహీన, కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం, నాయకులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, అశోక్, శ్రీనివాసులు, రాజశేఖర్, శ్రీనివాస్, వెంకట్రామయ్య, రాథోడ్ సంతోష్, శంకర్, నరేష్, వెంకన్న, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గాయత్రి ఆలయ బ్రహ్మోత్సవాలు



భక్తులకు దర్శనమిస్తున్న గాయత్రి అమ్మవారు

మౌలాలి, మే 25 (ఆంధ్రజ్యోతి): మౌలాలి డివిజన్ గాయత్రీనగర్ కాలనీలోని శ్రీ గాయత్రీ షిర్డీసాయిబాబా ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ మంగళవారం ప్రారంభమై 29వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఆలయ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని తెలిపారు. మంగళవారం మొదటి రోజున ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, శ్రీలక్ష్మీగణపతి మూతమంత్ర హోమం, తీర్థప్రసాద వితరణ చేపట్టనున్నారు. భక్తులు, కాలనీల ప్రజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని ఆకాంక్షించారు.



ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో భక్తులతో విశాఖ శారదపీఠం ఉత్తరాధికారి స్వామిమానేంద్ర సరస్వతి స్వామి

దేవాలయాలు హిందూ ధర్మానికి ప్రతీకలు

మౌలాలి, మే 25 (ఆంధ్రజ్యోతి): దేవాలయాలు హిందూ ధర్మానికి ప్రతీకలని విశాఖ శారదపీఠం ఉత్తరాధికారి స్వామి మానేంద్ర సరస్వతీ స్వామి అన్నారు. ఆదివారం ఆనంద్‌బాగ్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి స్వామి మానేంద్ర సరస్వతీ స్వామి విచ్చేసి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే దేవాలయాల పరిరక్షణ ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామలింగేశ్వరరావు, బీజేపీ నాయకులు ప్రియతం రామకృష్ణ, దుర్గారామ్, శ్రీను, రుత్విక్, రాధాకిషోర్ పాల్గొన్నారు.